

మాట్లాడుతున్న కలెక్టర్ టీఎస్ దివాకర

## పథకాల జాబితా రూపొందించాలి

**ములుగు కలెక్టర్ టీఎస్ దివాకర**

ములుగురూరల్, జనవరి 11 : రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు అధికారులు జాబితా తయారీ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ టీఎస్ దివాకర అన్నారు. శనివారం ఆయన అదనపు కలెక్టర్లు మహేందర్‌జీ, సంపత్‌రావుతో కలిసి ప్రభుత్వ పథకాలపై అధికారులతో సమీక్ష నిర్వహించి మాట్లాడారు. అర్హులైన రైతుల వివరాలను క్షేత్ర స్థాయిలో సమీక్షించి లబ్ధిదారుల పేర్లను తయారు చేసి రైతు భరోసా పథకానికి ఎంపిక చేయాలన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద లబ్ధిదారులకు ఆర్థిక సాయం అందించేందుకు జాబితాను సిద్ధం చేయాలన్నారు. అర్హులైన నిరుపేదలకు ఇండ్లు కేటాయించే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. తుది జాబితా 20వ తేదీ వరకు సమర్పించాలని ఆదేశించారు. 21 నుంచి 24 వరకు గ్రామ సభలు నిర్వహించి తుది జాబితా ఆధారంగా లబ్ధిదారులను ఖరారు చేయాలన్నారు. సమావేశంలో మండల ప్రత్యేకాధికారులు, తహసీల్దార్లు, ఎంపీవోలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

## సొంతింటి కల నెరవేర్చే దిశగా సర్కారు

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**

రేగొండ, జనవరి 11 : పేదల సొంతింటి కల నెరవేర్చే దిశగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం చేపట్టినట్లు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో రూ.5 లక్షలతో నిర్మించనున్న నమూనా ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. రేగొండ, గోరికొత్తపల్లి మండలాల్లోని 23 మంది లబ్ధిదారులకు ఆయన రూ.23,02,666 విలువ గల కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ 400 గజాల్లో ఇంటి నిర్మాణానికి ముగ్గు పోసిన 20 రోజుల్లో పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో గృహనిర్మాణశాఖ అధికారి రాజాలింగు, ఎంపీడీవో వెంకటేశ్వర్‌రావు, ఆర్ఐ నరేశ్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు నాయినేని సంపత్‌రావు, భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుంటోజు కిష్టయ్య, పీఏసీఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్‌రావు, నాయకులు మోడెం ఉమేష్‌గౌడ్, మ్యాకల భిక్షపతి, ముదుత్తనపల్లి శంకరయ్య, పున్నం రవి, జంగటి సుధాకర్, మైస భిక్షపతి, బొట్లు సుధాకర్, మటిక సంతోష్, వినోద్, సామ్రాట్ పాల్గొన్నారు.



గొత్తికోయగూడెం వాసులతో ఏఎస్పీ శివం ఉపాధ్యాయ

## అసాంఘిక శక్తులతో అప్రమత్తంగా ఉండాలి

వెంకటాపురం(నూగూరు), జనవరి 11 : అసాంఘిక శక్తులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ అన్నారు. శుక్రవారం మండలంలోని కొత్తగుంపు గ్రామంలో కార్డన్ సెర్చ్ నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ అనుమానితులు, అపరిచిత వ్యక్తులు గ్రామంలోకి వస్తే తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. అనంతరం యువతకు వాలీబాల్ కిట్లను అందజేశారు. కార్యక్రమంలో సీఆర్పీఎఫ్ డీఎస్పీ సతీశ్, సీఐ బండారి కుమార్, ఎస్సై కొప్పుల తిరుపతిరావు, సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

NAMASTHE TELANGANA CLASSIFIEDS

**CHANGE OF NAME**

★I, GUDIPELLY DHARMA REDDY (Old Name) S/o GUDIPELLY CHANDRA REDDY, R/o H.No. 2-86, NACHINAPALLE, DUGGONDI, WARANGAL District 506331,TS. Have changed my name as GUDIPELLI DHARMAREDDY (New Name) S/o GUDIPELLY CHANDRA REDDY.
NTW-000

**PLOTS FOR SALE**


★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720.
NT-326614

**సెప్టిక్ ట్యాంక్ క్లినర్**

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్పర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

**వృద్ధాశ్రమము**



★హన్మకొండ వడ్డెపల్లి నందు ఆధునిక వసతులతో గత పది సంవత్సరాల నుండి 50 మంది వృద్ధులకు సేవలు అందిస్తూ నూతనంగా బ్లాకు అందుబాటులోకి తేవడం జరిగింది. సంప్ర: సెల్: 9848444020, 9110551507
NTW-326547

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961

WARANAGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777135

MULUGU - 9182777135

MAHABUBABAD - 9182777557

JANGAON - 9182777565

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

**మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

గణపురం, జనవరి 11 : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మండలంలోని చెల్పూర్ మేజర్ గ్రామ పంచాయతీ పరిధి ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ గెలిచిన సంవత్సర కాలంలో అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం జరుగుతుందని, రైతులకు రైతుబంధు ఇవ్వడం లేదని, రుణమాఫీ చేయకుండా మోసం చేశారని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటేసే పరిస్థితి లేదని, ఏ ఎన్నికలు జరిగినా బీఆర్ఎస్ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటానని, ఎవరూ అధైర్య పడొద్దని సూచించారు. పార్టీని, తనను నమ్ముకున్న వాళ్లపై కేసులు పెడితే సహించేది లేదని అన్నారు. నాయకులు ప్రజలకు అందుబాటులో ఉంటూ నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేయాలన్నారు. ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు మోతె కర్ణాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్‌రావు, మాజీ ఎంపీటీసీ చెన్నూరి రమాదేవీ మధుకర్, భూపాలపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నర్సింహారావు, సొసైటీ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు అల్లూరి శ్రీనివాస్, మండల మహిళా అధ్యక్షురాలు మేకల రజిత, మాజీ ఉప సర్పంచ్ రజియా, నాయకులు దాసరి రవి, ఆరె సాంబరెడ్డి, రాందాసు రాజు, హన్మంతరావు, చీటి శంకర్, పొన్నం రమేశ్, విజయ, మోకిరాల తిరుపతిరావు, తోట శ్రీనివాస్, పేరాల దేవేందర్‌రావు, బొప్పనపెల్లి రాజయ్య, నవీన్‌రెడ్డి, ప్రసాద్, పిన్నింటి శ్రీనివాసరావు, అంజద్ పాషా, దొగ్గెల సుధాకర్, యూత్ నాయకుడు చీటి కృష్ణ పాల్గొన్నారు.

## సరస్వతి పుష్కరాలకు ఏర్పాట్లు చేయాలి

**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు**



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీధర్‌బాబు

భూపాలపల్లి రూరల్, జనవరి 11 : కాళేశ్వర ముక్తీశ్వర ఆలయం, గోదావరి సంగమ తీరంలోని పుష్కర ఘాట్లను కాశీ, హరిద్వార్, ప్రయాగ పుణ్యక్షేత్రాల స్థాయిలో అభివృద్ధి చేయాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అధికారులను ఆదేశించారు. మే 15 నుంచి 26 వరకు నిర్వహించనున్న సరస్వతి నది అంతర్వాహిని పుష్కరాల ఏర్పాట్లపై శనివారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో సంబంధిత అధికారులతో మంత్రి విస్తృత స్థాయి సమావేశం నిర్వహించి మాట్లాడారు. సరస్వతీ పుష్కరాలు దేశంలో మరెక్కడా జరగవని, కాళేశ్వరం సంగమ స్థలంలో మాత్రమే వందల ఏళ్లుగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఏర్పాట్లకు కేటాయించిన రూ.25 కోట్ల నిధులను సద్వినియోగం చేసుకొని కాళేశ్వరం ప్రతిష్ఠను నలుదిశలా వ్యాపించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. స్నానఘట్టాలను ఆధునికంగా నిర్మించాలని, రోడ్ల పునర్‌నిర్మాణం, విస్తరణ, మరమ్మతులు చేయాలని ఆదేశించారు. సరస్వతి విగ్రహ ప్రతిష్టాపన పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. మూడు హెలిప్యాడ్స్ సిద్ధం చేయాలని తెలిపారు. కాళేశ్వరంలోని ఆర్టీసీ బస్‌స్టేషన్ ప్రదేశంలో అత్యాధునిక, ఆకర్షణీయమైన మోడల్ బస్ స్టేషన్ తయారు చేయాలని సూచించారు. వీధి దీపాలు, ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేయాలని, ఇందుకు రూ.62 లక్షలు ఇప్పటికే విడుదల చేశామని తెలిపారు. ఫిబ్రవరి 7 నుంచి 9 వరకు నిర్వహించనున్న కుంబాభిషేకం పనులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా చేపట్టాలని సూచించారు. సమావేశంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కలెక్టర్ రాహుల్‌శర్మ, దేవాదాయ కమిషనర్ శ్రీధర్, జాయింట్ కమిషనర్ రామకృష్ణారావు, ఎస్ఈ దుర్గాప్రసాద్, టూరిజం ఎండీ ప్రకాశ్‌రెడ్డి, ట్రాన్స్‌కో ఎస్ఈ మల్చూర్ నాయక్, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ నిర్మల, డీపీవో నారాయణరావు, ఇరిగేషన్ ఈఈ తిరుపతి, డీపీఆర్వో శ్రీనివాసరావు, కాళేశ్వరం ఈవో మారుతి, భూపాలపల్లి ఆర్టీసీ డివిజనల్ మేనేజర్, డీఎం పాల్గొన్నారు.

## క్రీడోత్సవాల్లో పాల్గొనాలి

ములుగురూరల్, జనవరి 11 : సంక్రాంతి పండుగ సందర్భంగా ఈ నెల 12,13వ తేదిల్లో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే కబడ్డీ పోటీలతో పాటు ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నామని, ఆసక్తి గల క్రీడాకారులు, మహిళలు పోటీల్లో పాల్గొనాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వివరాలకు 94949 22863, 80089 38848 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

## పంటలకు నీరందించాలి

చిట్యాల, జనవరి 11 : మండలంలోని రైతులకు యాసంగి పంట పొలాలకు ఎస్సారెస్పీ డీబీఎం-38 కాల్వ ద్వారా సాగునీరు అందించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. వరి, మొక్కజొన్న పంటలు సాగునీరు లేక ఎండిపోయే ప్రమాదం ఉందని తెలిపారు. మండలపరిధిలోని వాగులు, చెరువులు, కుంటలు, బోరు బావులు అడుగంటి పోయాయన్నారు. ఇప్పటికైనా కలెక్టర్, ఎమ్మెల్యే స్పందించి, డీబీఎం 38 కాల్వ ద్వారా సాగునీరు అందించాలన్నారు. మండలంలోని చెరువులు, వాగులు, నింపి రైతుల పంటలు కాపాడాలని రవీందర్ కోరారు.

## శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలి

**కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి**


కాటారం, జనవరి 11 : శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతీ పౌరుడు సహకరించాలని డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం గంగారం క్రాస్ వద్ద పోలీసులు నాకాబంధీ నిర్వహించి తనిఖీలు చేపట్టారు. అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ నిషేదిత గంజాయి, గుడుంబా అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనుమానిత వ్యక్తులు సంచరిస్తే సమాచారం ఇవ్వాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు అందరూ ముందుకు రావాలన్నారు. ఈ సందర్భంగా నంబరు ప్లేట్లు, సంబంధిత ధృవీకరణ పత్రాలు లేని 12 ఆటోలు, 18 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో సీఐ నాగార్జునరావు, కాటారం, కొయ్యూర్, మహాముత్తారం ఎస్సైలు అభినవ్, నరేశ్, మహేందర్ పాల్గొన్నారు.



గ్రామస్తులతో మాట్లాడుతున్న డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి

## ఎంజీఎం హైస్కూల్‌లో ముందస్తు సంక్రాంతి వేడుకలు

గణపురం, జనవరి11: మండలంలోని చెల్పూర్ ఎంజీఎం హైస్కూల్‌లో శనివారం ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యం ముగ్గులు, పతంగి పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు భోగిపండ్లు పోశారు. ముగ్గుల పోటీల్లో మొదటి బహుమతి కోడగాని అపర్ణకు రూ.2, 116, ద్వితీయ బహుమతి రఘుసాల రమాదేవి రూ.1,116, తృతీయ బహుమతి దుంప ఉమాదేవి రూ.516 గెలుపొందగా వారికి కరస్పాండెంట్ గ్యాదంగి సతీశ్ అందజేశారు. కార్యక్రమంలో డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపాల్ మధుకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




విద్యార్థులకు బోగిపండ్లు పోస్తున్న ఉపాధ్యాయులు

## ఘనంగా వడ్డె ఓబన్న జయంతి

ములుగురూరల్/ కృష్ణకాలనీ, జనవరి 11 : ములుగు సంక్షేమ భవనం, భూపాలపల్లి ఐడీవోసీ కాన్ఫరెన్స్ హాల్‌లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం వడ్డె ఓబన్న జయంతి వేడుకలు నిర్వహించారు. ములుగులో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సీహెచ్ రవీందర్‌రెడ్డి, భూపాలపల్లిలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో వడ్డెర సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మల్లయ్య సంఘం జెండాను ఆవిష్కరించారు. జిల్లా బీసీ సంక్షేమం సంఘం జిల్లా అధికారి శైలజ, తెలంగాణ వడ్డెర సంఘం అధ్యక్షుడు గండికోట వెంకటస్వామి, మండల అధ్యక్షుడు గొల్లెన సంతోశ్, రాజు, శ్రీనివాస్, ఉద్యోగులు రేణుక, మానస, సరిత, కుమారస్వామి, ప్రతాప్, గోపాల్‌చారి, గణేశ్ పాల్గొన్నారు.

## ప్రశాంతంగా టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు పరీక్షలు

భూపాలపల్లి రూరల్, జనవరి 11 : భూపాలపల్లి ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు డ్రాయింగ్ లోయర్ పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు డీఈవో ఎం రాజేందర్, ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి మందల రవీందర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం నిర్వహించిన డ్రాయింగ్ హైయ్యర్ పరీక్షకు 148 మందికి 98 మంది, లోయర్‌కు 58 మందికి 45 మంది, టైలరింగ్, ఎంబ్రాయిడరీ లోయర్‌కు 33 మందికి 16 మంది హాజరయ్యారన్నారు. మధ్యాహ్నం నిర్వహించిన డ్రాయింగ్ హైయ్యర్ పరీక్షకు 58 మందికి 44 మంది, టైలరింగ్, ఎంబ్రాయిడరీ హైయ్యర్‌కు 33 మందికి 16 మంది అభ్యర్థులు హాజరైనట్లు తెలిపారు.

## గ్రామాల వారీగా టీమ్‌లు ఏర్పాటు చేయాలి

**అధికారులతో భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ**



టెలీ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌శర్మ

భూపాలపల్లి రూరల్, జనవరి 11 : రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు గ్రామాల వారీగా టీములు ఏర్పాటుకు షెడ్యూల్ తయారు చేయాలని కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. శనివారం షెడ్యూల్ తయారు చేసే అంశాలపై రెవెన్యూ, పంచాయతీరాజ్, వ్యవసాయ, డీఆర్డీవో, పౌర సరఫరాలు, గృహ నిర్మాణశాఖ, మండల ప్రత్యేక అధికారులతో కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ నెల 26 నుంచి లబ్ధిదారులకు నాలుగు పథకాలు అందించడానికి అన్ని చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. రైతు భరోసా వ్యవసాయ యోగ్యమైన భూములకు మాత్రమే ఇవ్వాలన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు ఆధారంగా కనీసం నెలలో 20 రోజులు పని చేసిన వారిని అర్హులుగా తీసుకోవాలన్నారు. రేషన్ కార్డులకు మండల స్థాయిలో ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ప్రజాపాలన దరఖాస్తులను ప్రామాణికంగా తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో విచారణ టీములు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ నెల 16 నుంచి 20వ తేదీ వరకు వివరాలు సేకరించి 24 వరకు గ్రామ సభలు నిర్వహించి తుది జాబితా తయారు చేయాలని ఆదేశించారు. 25, 26 తేదీల వరకు డేటా ఎంట్రీ పూర్తి చేయాలన్నారు. సాగులో ఉన్న భూమికి మాత్రమే రైతు భరోసా ఇవ్వాలని, వ్యవసాయ యోగ్యం లేని భూములను పోర్టల్ నుంచి తొలగించి గ్రామ సభలు నిర్వహించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే 96 శాతం పూర్తయిందని, వాటిలో 5 శాతం సూపర్ చెక్ చేయాలని, అర్హుల జాబితా ప్రకారం గ్రామ సభలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. అదనపు కలెక్టర్ల అశోక్‌కుమార్, విజయలక్ష్మి, డీపీవో నారాయణరావు, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, డీఆర్డీవో నరేశ్, డీఏవో విజయభాస్కర్, గృహ నిర్మాణశాఖ పీడీ లోక్యా నాయక్, ప్రత్యేక అధికారులు, తహసీల్దారులు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.



కాకతీయ స్టేడియంలో స్టేజి నిర్మాణ పనులు చేస్తున్న సిబ్బంది

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు చేయండి

**సింగరేణి భూపాలపల్లి జీఎం రాజేశ్వర్‌రెడ్డి**

భూపాలపల్లి రూరల్, జనవరి 11 : గణతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలని సింగరేణి భూపాలపల్లి జీఎం ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. సుభాశ్ కాలనీ కాకతీయ స్టేడియంలో గ్రౌండ్ లెవెలింగ్, నూతన స్టేజ్ నిర్మాణ పనులు చేపట్టారు. శనివారం ఏరియా అధికార ప్రతినిధి మారుతితో కలిసి జీఎం పనులను పరిశీలించారు. వేడుకలకు హాజరు కానున్న ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు.

## రోడ్డు భద్రతా మాసోత్సవాల పోస్టర్లతో ప్రదర్శన

వాజేడు, జనవరి 11 : మండలంలోని జగన్నాథపురం గ్రామం వద్ద 163 జాతీయ రహదారిపై శనివారం ఎస్సై రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా పోస్టర్లు, బ్యానర్లను ప్రదర్శించారు. ఈ సందర్భంగా వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగహన కల్పించారు. హెల్మెంట్ తప్పనిసరిగా ధరించాలని ద్విచక్ర వాహనదారులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎన్‌హెచ్ నాలుగులైన్ల విస్తరణ నిర్మాణ కాంట్రాక్ట్ సంస్థ రాఘవ కన్‌స్ట్రక్షన్ ప్రాజెక్ట్ మేనేజర్ రాజు, సీనియర్ ఇంజినీర్ నవీన్, కాంగ్రెస్ నాయకులు కాకర్లపూడి విక్రాంత్, జగన్నాథరాజు, రానిమేకల రాంబాబు పాల్గొన్నారు. అలాగే జగన్నాథపురం గ్రామం వద్ద ఎస్సై ఆధ్వర్యంలో పోలీసులు వాహన తనిఖీలు చేశారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం తోపాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిపోయే వాహనాలను ఆపి బ్యాగులు సోదాలు చేశారు. అనుమానితులను ప్రశ్నించి వివరాలు సేకరించారు.

## డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలి

మంగపేట : డ్రైవర్లు విధి నిర్వహణలో నిత్యం అప్రమత్తంగా ఉంటూ ప్రమాదాలు జరుగకుండా వాహనాలు నడుపాలని ఎస్సై టీవీఆర్ సూరి అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల ఆటో డ్రైవర్లతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై డ్రైవింగ్ నిబంధనలు వివరించారు. ఎస్సైలు సురేశ్, శ్రీకాంత్, మహేష్, ఆటో యూనియన్ బృందం పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతను పాటించాలి

ములుగురూరల్ : రోడ్డు భద్రత నిబంధనలను ప్రతీ వాహనదారుడు పాటించాలని ములుగు పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వో వెంకటేశ్వర్‌రావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని డీఎల్ఆర్ ఫంక్షన్ హాల్ నుంచి ప్రభుత్వ దవాఖాన వరకు వాహనదారులు, ఎస్సై-2 రామకృష్ణ, ఎస్సై-3 లక్ష్మారెడ్డితో కలిసి రోడ్డు భద్రత అవగాహణ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎస్‌హెచ్‌వో మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, వాహన కాగితాలతో పాటు లైసెన్స్ వెంట ఉంచుకోవాలని అన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## ప్రాణం ఖరీదు రూ.6.50లక్షలు ?

- పెద్దల సమక్షంలో నష్టపరిహారం
- ట్రీట్‌మెంట్ చేసింది ఎలాంటి అర్హత లేని ఆర్ఎంపీ భార్య

తాడ్వాయి, జనవరి11: ఆర్ఎంపీ భార్య చేసిన వైద్యం వికటించి ఓ యువకుడు మృతిచెందిన ఘటన ములుగు జిల్లా తాడ్వాయి మండలంలో జరిగింది. వివరాల్లోకి వెళితే.. మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువకుడు అస్వస్థతకు గురయ్యాడు. కుటుంబ సభ్యులు సమీప గ్రామంలోని ఓ ఆర్ఎంపీ వద్దకు వైద్యం కోసం తీసుకెళ్లగా అతడు అందుబాటులో లేడు. ఆర్ఎంపీ సూచనతో అతడి భార్య వచ్చిరాని వైద్యం చేస్తూ ఇంజెక్షన్లు ఇవ్వడంతో ఆ యువకుడి ఆరోగ్య పరిస్థితి విషమించి కోమాలోకి వెళ్లాడు. అంతలో ఇంటికి వచ్చిన ఆర్ఎంపీ పరిస్థితి చేయిదాటిపోయిందని గమనించి, హుటాహుటిన కుటుంబ సభ్యులతో మెరుగైన వైద్యం కోసం దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందాడు. దీంతో ఆగ్రహించిన కుటుంబ సభ్యులు ఆర్ఎంపీ ఇంటి ఎదుట రెండు గంటల పాటు మృతదేహంతో ధర్నా నిర్వహించారు. అప్పటికే ఆర్ఎంపీ ఉడాయించగా, విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో వారు శాంతించారు. కాగా, ఆర్ఎంపీ పెద్ద మనుషులతో సమావేశం పెట్టించి, బాధిత కుటుంబంతో చర్చలు జరిపారు. చివరకు రూ.6.50లక్షల మృతుడి కుటుంబానికి ఇచ్చేలా నిర్ణయించారు. గతంలో మరో గ్రామంలో కూడా ఆర్ఎంపీ నిర్వాకంతో ఓ మహిళ మృతిచెందింది.



ఆర్ఎంపీ ఇంటి ఎదుట ఆందోళన చేస్తున్న యువకుడి బంధువులు

## గౌడ కులస్తులు ఐక్యంగా ఉండాలి

గోవిందరావుపేట, జనవరి 11 : గౌడ కులస్తులు ఐక్యమత్యంతో ఉండాలని పస్రా సీఐ జీ రవీందర్ అన్నారు. మండలంలోని పస్రాలో కల్లుగీత కార్మిక సంఘం(కేజీకేఎస్) క్యాలెండర్‌ను ఎస్సై కమలాకర్, గౌడ కులస్తులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో జక్కు రాజు, కాసాని స్వామి, వాత్సవాయి సారయ్య, తౌనికెల రాఘవులు, విక్రమ్, జగదీశ్వర్, సారంగం, వెంకన్న, దామోదర్, మహేశ్, సుధాకర్, ఉపేందర్ పాల్గొన్నారు.



కేజీకేఎస్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సీఐ రవీందర్

## లేని మొక్కలకు బిల్లులు చెల్లింపులు

మొగుళ్లపల్లి, జనవరి 11 : ఉపాధిహామీ పనుల్లో సిబ్బంది చేతివాటం చూపగా తనిఖీలో అవకతవకలు బయటపడ్డాయి. శుక్ర, శని వారాల్లో ఉపాధి హామీ పనులపై ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ ఏపీడీ మంజులాదేవి 15వ విడుత సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఏప్రిల్ 2023 నుంచి 2024 మార్చి 31 రూ. 2.30 కోట్లకు సంబంధించి 220 పనులపై 25 జీపీల్లో ఎస్ఆర్ కుమార్ ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ క్రమంలో విస్తుపోయేలా పనులు కనిపించాయి. ఒకే పనికి రెండు సార్లు బిల్లులు చెల్లించడం, మొక్కలు నాటకున్నా రికార్డుల్లో నాటినట్లు రాసి బిల్లులు చెల్లించడం, ట్యాంకర్ పేమెంట్స్, ఎంబీలు చేయకుండానే పేమెంట్స్ చేయడం, పనిచేసిన ప్రదేశంలో గుర్తించిన పని తక్కువగా ఉండి రికార్డుల్లో ఎక్కువగా నమోదు చేయడం వంటి పలు అవకతవకలకు పాల్పడినట్టు తేలింది. 25 జీపీలకు రూ.2.95 లక్షలు ఉపాధి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శుల నుంచి రికవరికీ ఆదేశించినట్లు అధికారులు తెలిపారు. క్వాలిటీ కంట్రోల్ అధికారి ధరమ్‌సింగ్, జిల్లా అంబుడ్స్ మన్ శ్రీనివాస్, ఎంపీడీవో మహబూబ్ హుస్సేన్, ఇన్‌చార్జి ఏపీవో అలీం, ఇన్‌చార్జి ఈసీ కిరణ్, సామాజిక తనిఖీ ఏపీసీ ఆంజగౌడ్, టెక్నికల్ అసిస్టెంట్ రాము, మౌనిక, కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితుడికి పరామర్శ

టేకుమట్ల, జనవరి 11 : మండలకేంద్రానికి చెందిన ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు రామ్‌చందర్ మాదిగ ప్రమాదవశాత్తు గాయపడగా శనివారం బీఆర్ఎస్ నాయకుడు ఆది రఘు, ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి పరామర్శించారు. వారివెంట ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి గాజుల భిక్షపతి, మండల అధ్యక్షుడు రేణుకుంట్ల శంకర్, ఎమ్మార్పీఎస్(టీఎస్) జిల్లా అధ్యక్షుడు ఎలుకటి రాజయ్య, నాయకులు అంబాల అనిల్, మచ్చ శ్రీకాంత్, చిరంజీవి ఉన్నారు.

## బైక్ అదుపుతప్పి ఇద్దరికి గాయాలు

మహాముత్తారం, జనవరి 11 : బైక్‌కు అడవి పంది అడ్డు రావడంతో అదుపుతప్పి కిందపడగా ఇద్దరికి గాయాలయ్యాయి. మండలంలోని స్తంభంపల్లిపీపీ -మలుగుపల్లి గ్రామాల మధ్య ఈనెల 8న జరిగిన రోడ్డు ప్రమాదంలో స్తంభంపల్లి గ్రామానికి చెందిన జాడి ముత్తయ్య, యామన్‌పల్లి గ్రామానికి చెందిన రత్నం రఘు తీవ్రంగా గాయపడ్డారు. ఒక్కసారిగా అడవి పంది అడ్డు రావడంతో ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

## విద్యుదాఘాతంతో ఎడ్లు మృతి

వెంకటాపూర్, జనవరి 11 : విద్యుదాఘాతంతో రెండు ఎడ్లు మృతి చెందిన ఘటన శనివారం కేశావాపూర్ గ్రామంలో జరిగింది. పల్లవేని రవి వ్యవసాయ పనుల నిమిత్తం ఎడ్ల బండిలో వెళ్తుండగా బూచికుంట సమీపంలో ఎడ్లకు విద్యుత్ తీగలు తాకడంతో షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందాయి. అధికారులు స్పందించి తీగలను వేరే వైపుకు మార్చడంతో పాటు రవిని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## జర్నలిస్టుల భద్రతకు ప్రత్యేక చట్టం తేవాలి

కాటారం, జనవరి 11 : జర్నలిస్టుల భద్రత కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బస్తర్‌లో ఫ్రీలాన్స్ జర్నలిస్టు ముఖేష్ చంద్రకర్ హత్యను తీవ్రంగా ఖండించారు. కాటారంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సమావేశంలో నాయకులు పీక కిరణ్, రాదండి దేవేందర్, కామర గట్టయ్య మాట్లాడారు. నిజాన్ని నిర్భయంగా వెల్లడించే జర్నలిస్టులపై దాడులు, హత్యలు జరుగుతున్నాయని, దీనిలో భాగంగానే చంద్రకర్ హత్య జరిగిందన్నారు. దీనికి అక్కడి బీజేపీ ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. కార్యక్రమంలో గట్ల రాజయ్య, మంజుల భిక్షపతి, లక్ష్మీనారాయణ, యుగంధర్ పాల్గొన్నారు.

## కేటీపీపీలో క్యాలెండర్ ఆవిష్కరణ

గణపురం, జనవరి 11 : చెల్పూర్ కేటీపీపీలో శనివారం తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్, తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ క్యాలెండర్, డైరీని సీఈ చిట్టాప్రగడ శ్రీప్రకాశ్ వేర్వేరుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ అధ్యక్షుడు ఊరుగొండ సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి జీఎస్ కనకరాజు, ఎస్ఈలు ఐవీఎల్ కోటేశ్వర్ రావు, వీవీ మురళీమోహన్, వెంకటేశ్వర్‌రావు, తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకుడు మోరె రవి, కేటీపీపీ రీజినల్ కోశాధికారి రాజేందర్ పాల్గొన్నారు.

## హెల్మెట్, ఇన్సూరెన్స్ తప్పనిసరి

మొగుళ్ళపల్లి, జనవరి 11 : ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, ఫోర్ వీలర్స్ నడిపేవారు సీట్ బెల్ట్ ధరించాలని, లైసెన్స్, ఇన్సూరెన్స్ తప్పనిసరి కలిగి ఉండాలని ఎస్సై బీ అశోక్ అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా శనివారం మండలకేంద్రంలో పోలీస్, రవాణా శాఖల ఆధ్వర్యంలో ప్రజలు, వాహనదారులకు అవగహన కల్పించారు. ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంవీఐ సుందర్ నాయక్, శ్రీనివాస్, ఏఎస్సై రాజేశం, కానిస్టేబుల్ సారంగపాణి, కృష్ణ పాల్గొన్నారు.